నవభూమి
www.navabhoomi.in
5 హైదరాబాద్
ఆదివారం
03, ఆగస్టు ,2025

# రాజేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టూడెంట్స్‌కు,బూట్ల టై బెల్ట్ పంపిణీ

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 02 నవభూమి :**ఎల్లారెడ్డిపేట ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో ఎంపీపీస్ స్కూల్ లిది"రాజేష్ ఫౌండేషన్" ఆధ్వర్యంలో 34 మంది స్టూడెంట్స్‌కు బూట్ల , టై, బెల్ట్ పంపిణీ చేశారు.శనివారం ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ కె.రాజేష్ స్కూల్ ను సందర్శించి స్టూడెంట్స్‌కు అవసరమయ్యే బూట్ల , టై, బెల్ట్ , అందజేసి తన ఔనత్యాన్ని చాటుకున్నాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వివిధ స్కూల్లో కొంతమంది పేద స్టూడెంట్స్ లు షూ, టై,బెల్టు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృశ నా ఫౌండేషన్ ద్వారా వారికి ఈరోజు అందజేయడం నాకు చాలా సంతోషంగా ఉన్నదన్నారు. ఎంఈఓ కృష్ణ హరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు షూ, టై, బెల్ట్ లు అందించినందుకు పాఠశాల తరపున నా తరపున రాజేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తమ పాఠశాల స్టూడెంట్స్ కు యూనిఫామ్స్ ఉన్నాయని బూట్ల , టై, బెల్ట్ , లేకపోవడంతో కొంత వెలితిగా ఉండేదని అన్నారు బూట్ల , టై, బెల్ట్ , వితరణ చేసిన ఫౌండేషన్ చైర్మన్ రాజేష్ కు కృతజ్ఞతలు తెలిపి శాల్వతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చిన్ని బాబు గారు జిల్లా కార్యదర్శి పందుల లింగం గారు ,తిరుపతి గౌడ్, ఎస్ఎస్సి సెల్ కో కన్వీనర్ గోపాల్ గారు అనిల్ గారు సామ్సన్ దానియేలు శరవిందు గారు వాడ పెద్దలు , ఎల్లయ్య గారు పాల్గొన్నారు,




## బిడ్డకు తల్లిపాలను మించిన దివ్య ఔషధం మరొకటి లేదు



**గరిడేపల్లి-నవభూమి :**తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలని పుట్టిన గంటలోపు ముర్రు ప్రాలు తాగించడం వలన బిడ్డలో రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ టీచర్ పోకల వెంకమ్మ అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం గరిడేపల్లి మండలంలోని గానుగబండ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు ఆరు నెలలు వయస్సు పూర్తయ్యేంతవరకు కూడా కేవలం తల్లిపాలన మాత్రమే తాగించాలని బిడ్డ కడుపులో ఉండగా తల్లి ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా తింటే, తల్లి ఆరోగ్యంతో ఉండటంతో పాటు కడుపులోని బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు.ప్రతి తల్లి కూడా తన బిడ్డకు ఆరు నెలల వయసు వచ్చేంతవరకు కేవలం తల్లి పాలను మాత్రమే తాగించాలని .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ,ఆయా గోవిందమ్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మోటివేషన్ క్లాసెస్




**గరిడేపల్లి-నవభూమి:** గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి ఆధ్వర్యంలో మోటివేషన్ స్పీకర్స్ వీరవల్లి శ్రీలత, సరికొప్పుల నాగేశ్వర రావు విద్యార్థులని ఉద్దేశించి జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకుని ముందుకు వెళ్ళాలని, ఎటువంటి చెడు వ్యసనాలుకి లోను అవకుండా జీవితంలో ముందుకు వెళ్ళాలని తెలియ చేశారు, లయన్స్ క్లబ్ ద్వారా యువ వికాస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకి ఈ మోటివేషన్ క్లాసెస్ నిర్వహించడం జరుగుతుంది అని తెలియ చేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి నాగమణి , స్కూల్ ఉపాధ్యని ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముర్రు వ్యాధి నిరోధక టీకాలాంటివి
### టీచర్స్ విస్తృత ప్రచారం




**మిర్యాలగూడ-నవభూమి,ఆగస్టు 2:-**మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్.మమత ఆధ్వర్యంలో బండమీది గూడెంసెక్టార్ కాల్వపల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతను గురించి గర్భిణులకు బాలింతలకు అవగాహన కల్పించారు. బిడ్డకు మొదటి గంటలో ఇచ్చే ముర్రు పాలు బిడ్డకు మొదటి వ్యాధి నిరోధక టీకా అని పసుపు పచ్చని రంగులో వచ్చే ముర్రుపాలను తప్పకుండా బిడ్డకు తల్లి పాలు పడుతూనే తల్లి తన ఆరోగ్యం గురించి తీసుకోవాల్సిన పౌష్టికాహారం, క్యాల్షియం, ఐరన్ సప్లిమెంట్ గురించి సూపర్వైజర్ వి.హేమాదేవి వివరించారు. 8వ నెల నిండిన గర్భిణీల గృహ సందర్శనలు చేసి ప్రసవించిన గంటలోపు పుట్టిన బిడ్డకు తల్లికి వచ్చే ముర్రుపాలు తప్పకుండా పట్టించాలన్నారు 6 నెలలు నిండేదాకా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. 6 నెలలు నుంచి అనుబంధ పోషకాహారం ఇస్తూ పిల్లలకి రెండు సంవత్సరాలు నిండే దాకా తల్లి పాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎస్కె.అహ్మది బేగం ఐ.సైదమ్మ, అంగన్వాడి హెల్పర్ జముకు, ఆరోగ్యశాఖ హెల్త్ సూపర్వైజర్ ఫసియుద్దిన్,ఆశాకార్యకర్త బి. సైదమ్మ, గర్భిణీలు, బాలింతలు ప్రీ స్కూల్ పిల్లల తల్లులు లబ్ధిదారులు పాల్గొన్నారు.ఈదులగూడెం రెండో సెంటర్లో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఇంటింటిని సందర్శించారు. జీరో నుంచి 6 సంవత్సరాల పిల్లలు మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలను ఇండ్లను సందర్శించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బొందు పార్వతి, హెల్పర్ జి.లక్ష్మి, తల్లులు రాధ పావని, శ్రీలత, లావణ్య పాల్గొన్నారు.



### పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం నగదు బదిలీ
# ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమం

**గరిడేపల్లి నవభూమి:** గడ్డిపల్లి శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం-లో 20 వ విడత ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం నగదు బదిలీ కార్యక్రమం సందర్భంగా కె.వి.కెలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు సినియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇంచార్జ్ డి. నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో కిసాన్ సమ్మాన్ నిది పథకం పీఎం కిసాన్ 20 వ విడత నిధులను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. దేశంలోని 9.7 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.20,500 వేల కోట్లు జమ చేశారు. కాగా తెలంగాణకి చెందిన దాదాపు 30,48,742 లక్షలకుపైగా రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. రూ.620.82 కోట్లకుపైగా నిధులు విడుదల అయ్యాయి అన్నారు. తదుపరి భారతదేశంలో 50 శాతానికి పైగా జనాభా వ్యవసాయం పైన ఆధారపడి ఉందని కావున వ్యవసాయంలో తీసుకువచ్చే కొత్త శాస్త్రీయ పద్ధతులను రైతులు ఉపయోగిస్తే ఎంతో లాభదాయకమని తెలిపారు. భారత జనాభా రోజు రోజుకి పెరిగిపోవడం వలన ఆహార భద్రతపై కేంద్రం దృష్టి సారించి రైతులకు ఉపయోగపడే స్కీములను సబ్సిడీలను అందిస్తుందన్నారు. రైతులు అందరూ కేవలం ఒకే పంట పై ఆధార పడకుండా సమగ్ర వ్యవసాయ విధానం లో భాగంగా వరితో పాటు, కూరగాయలు, పండ్ల మొక్కలు, పెరటి కోళ్ళు, పశువులు, చేపల పెంపకం చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఈ



కార్యక్రమంలో కేవీకే ఇంచార్జ్ సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డి.నరేష్ మాట్లాడుతూ కె.వి.కెలో జరిగే వివిధ కార్యక్రమాల గురించి, రైతులకు ఇచ్చే శిక్షణ కార్యక్రమాల గురించి కెవికెలో అందుబాటులో ఉండే వివిధ ఉత్పత్తులైన జీవన ఎరువులు, విత్తనాలు, కూరగాయల నారు, పండ్ల మొక్కలు, వర్మి కంపోస్ట్, అజోల్లా, గురించి తెలియజేశారు. రైతులు హానికరమైన పురుగుమందులు ఎరువులను వాడకుండా సేంద్రియ ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటిస్తూ తక్కువ ఖర్చుతో పర్యావరణానికి ఎలాంటి హాని లేకుండా వ్యవసాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే శాస్త్రవేత్తలు సి.హేచ్.నరేష్, ఎ.కిరణ్,టి.మాధురి,డి.ఆదర్శ్, పి అక్షిత్. ఎన్ .సుగంధి, కంప్యూటర్ ప్రోగ్రామర్ ఎ.నరేష్, మండల వ్యవసాయ అధికారి ప్రీతం కుమార్ ఇఫ్కో కంపెనీ ఏరియా మేనేజర్ వెంకటేశ్వర్లు రైతులు డీలర్స్ పాల్గొన్నారు.

### మత్తు పదార్థాలకు
# యువత దూరంగా ఉండాలి

- డి ఎస్పీ రాజశేఖర్ రాజు
- చెడు అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు
- ముగిసిన యువ చైతన్య సైకిల్ యాత్ర
- మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి




**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 2:-** మాదక ద్రవ్యాలకు, గంజాయి, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండి మంచి భవిష్యత్తును నిర్ణయించుకోవాలని మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్ రాజు అన్నారు. గంజాయి డ్రగ్స్ నిర్మూలించాలని మత్తుపదార్థాలను అరికట్టాలని సోషల్ బెట్టింగ్ యాప్లను నిషేధించాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర శనివారం మిర్యాలగూడలో ముగిసింది. ఈ సందర్భంగా శ్రీ ఫంక్షన్ హాల్లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశ పౌరులని అలాంటి యువత చెడు అలవాట్లకు బానిస కావద్దని సూచించారు. మాదక ద్రవ్యాలు, గంజాయి విక్రయాల గురించి తెలిస్తే పోలీసులకు తెలియ జేయాలన్నారు. మాదక ద్రవ్యాలకు మత్తుకు బానిసలు కామని యువకులతో సిపిఎమ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. సరదాల కోసం చెడు అలవాటును నేర్చుకున్నట్లయితే జీవితాలు నాశనం అవుతాయని సూచించారు. చిన్నప్పటినుంచి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానాలు ఎదిగేందుకు యువత కృషి చేయాలని కోరారు. విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. ప్రధానంగా గంజాయి, డ్రగ్స్ దూరంగా ఉండాలని కోరారు. ఆన్లైన్లో బెట్టింగ్ యాప్లను ప్రభుత్వాలు నిషేధించాలని డిమాండ్ చేశారు. మంచిగా




చదివి ఉన్నత స్థానాలు ఎదిగి తల్లిదండ్రుల ఆశయాలను ఆశలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. దేశంలో రాష్ట్రంలో ప్రాంతాలలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు యువత అర్థం చేసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రమేశ్ మాట్లాడుతూ గ్రామాలలో పెరిగిపోతున్న గంజాయి,డ్రగ్స్ సోషల్ మీడియా, యాప్ల విషయంపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు యువ చైతన్య సైకిల్ యాత్ర చేపట్టినట్టు తెలిపారు. పది రోజులు, 25 మండలాలు 6 మున్సిపాలిటీలు 450 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. యాత్ర జరిగేటప్పుడు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి యాత్రకు మద్దతు తెలిపారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ తెలిపారు. అనంతరం సైకిల్ యాత్రలో పాల్గొన్న వారందరికీ శాలువాలతో సన్మానించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.రవినాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సైన్స్ విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మువ్వా రామారావు, సామాజికవేత్త డాక్టర్ మునీర్, సిపిఎం జిల్లా నాయకులు వినోద్ నాయక్, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు రేమిడాల పరశురాములు, జిల్లా నాయకులు కోడిరెక్క మల్లయ్య, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, డి వై ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు పతాని శ్రీనివాస్,

### మెప్మా, మున్సిపాల్టీ
# సంయుక్త ఆధ్వర్యంలో రేపు శిక్షణ

- మున్సిపాల్టీ నగర కమిషనర్ వెంకటేశ్వర్లు

**జనగామ నవభూమి ప్రతినిధి:** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా)జనగామ మున్సిపాలిటీ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణ వీధి విక్రయ దారుల పురోభివృద్ధి చట్టంను అనుసరించి పట్టణంలోని ఫుడ్ వెండర్స్ లకు ఈనెల4న సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంక.టేశ్వర్లు తెలియజేశారు.ప్రధానమంత్రి ఆత్మ నిర్వర్ భారత్ నిధి-వీధి విక్రయదారుల పురభివృద్ధి చట్టంల నియమ నిబంధనల ప్రకారం పట్టణంలోని వీధి విక్రయదారులను మెప్మా సిబ్బంది ద్వారా సర్వేచేసి వారిని గుర్తించి ప్రత్యేక గుర్తింపు కార్డుతో పాటు పీఎం స్వనిధి పథకంలో భాగంగా బ్యాంకుల ద్వారా రుణాలను అందించనున్నట్లు తెలిపారు. గుర్తించబడిన వీధి విక్రయదారులలో వివిధ రకాల ఆహారపదార్థాలను తయారుచేసి విక్రయించేటటువంటి వారు అదే విధంగా టిఫిన్ సెంటర్లు



తోపుడు బండ్లపై తినుబండారాలు విక్రయించు వారికి ఆరోగ్య సంరక్షణ బిఆహార పదార్థాలు తయారు చేసే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.ఈకార్యక్రమం ఈనెల4 సోమవారంఉదయం10గంటలకు స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశమందిరంలో నిర్వహిస్తారని తెలిపారు.కావున సంబంధిత ఫుడ్ వెండర్స్ ఆహార పదార్థాలను తయారు చేసే వీధి విక్రయదారులు తప్పనిసరిగా హాజరై ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరినారు.శిక్షణ అనంతరం స్ట్రీట్ ఫుడ్ వెండర్స్ కి సర్టిఫికెట్స్తో పాటు ఆప్రాన్ కిట్స్ ఉచితంగా అందజేయబడునని తెలిపారు కావున ఫుడ్ వెండర్స్ పాస్ ఫోటో ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు తీసుకొని రాగలరని తెలిపారు.ఈకార్యక్రమంలో మెప్మ పిడి హర్శవ,ర్ధన్ పాల్గొన్నారు.

# దేవాదుల ప్రాజెక్టు భూసేకరణ

**జనగామ నవభూమి ప్రతినిధి:** దేవాదుల ప్రాజెక్టుకు సంబందించిన భూసేకరణపనులు, ఇంజనీరింగ్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని,పడంలాల్ నెగి జాయింట్ సెక్రటరీ(మినిస్ట్రీ అఫ్ సివిల్ ఏవియేషన్) అన్నారు ఢిల్లీ నుంచి వచ్చిన పడం లాల్ నెగి జాయింట్ సెక్రటరీ( మినిస్ట్రీ అఫ్ సివిల్ ఏవియేన్ ) శనివారం దేవాదుల ప్రాజెక్ట్ పనుల పురోగతిని కలెక్టరెట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై పనులు ఏఏ పనులు ఏదశలో ఉన్నాయో? తెలుసుకున్నారు.ఈసందర్బంగా కలెక్టర్ దేవాదుల ప్రాజెక్టు పనుల పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి మాట్లాడారు. జిల్లాలో దాదాపు 2,56 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఉద్దేశంతో ప్రారంభించిన దేవాదుల ప్రాజెక్టు పనులు85శాతంపూర్తయ్యాయనిత్వరలో మిగతా వాటిని కూడా పూర్తి చేస్తామన్నారు.మొత్తం మూడు విడతలుగా చేపట్టిన ఏడు ప్యాకేజిలకు సంబందించిన పనులు త్వరగా అయ్యేలా క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తూ పర్యవేక్షిస్తున్నామన్నారు ఈసమావేశంలో సీడబ్ల్యూసి డైరెక్టర్ శ్రీనివాస్,కేంద్రజలవనరుల సైంటిస్ట్ గౌతం,ఇరిగేషన్ ఎస్ఈ సుధీర్,ఈఈ ప్రవీణ్,వినయ్బాబు, మంగ్లీలాల్, డిఈ, ఏఈలు పాల్గొన్నారు




## ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన తహసీల్దార్ సురేష్, ఇంచార్జి ఎడిఏ సైదానాయక్





**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 2:-** మిర్యాలగూడ మండలం పట్టణంలోని ఎరువుల దుకాణాలను శనివారం వ్యవసాయ శాఖ ఇన్చార్జి ఎడిఎ డి.సైదానాయక్, మండల తహసీల్దార్ ఎస్. సురేష్ కుమార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వాటిలో భాగంగా డీలర్లు స్టాక్ రిజిస్టర్ నోటీస్ బోర్డులు విధిగా నిర్వహించాలన్నారు. రైతుల నుంచి ఆధార్ కార్డు తీసుకొని ఎరువులను ఈ పాస్ మిషన్ ద్వారా విక్రయించాలని సూచించారు. యూరియాను ఎమ్మార్పీకి మించి ఎక్కువ ధరకు అమ్మినట్లయితే ఎరువుల యాక్ట్ ప్రకారం తగిన కఠిన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. మండలంలో యూరియా తగినంతగా ఉందన్నారు. రైతులు ఎవరూ కూడా యూరియా గురించి ఆందోళన చెంద వలసిన అవసరం లేదని సూచించారు

## తీగలవేణి జెడ్పీ హైస్కూల్‌లో ఎన్ఎంఎంఎస్ పుస్తకాల పంపిణీ


**మహబూబాబాద్ టౌన్ ఆగస్టు 2, నవభూమి ప్రతినిధి:** స్ఫూర్తి ఎడ్యుకేషన్




ఫౌండేషన్, తెలుగు సేవా సమితి ఆఫ్ నెబ్రాస్క ఆధ్వర్యంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తీగలవేణిలో ఎన్ఎంఎంఎస్ పరీక్షకు సన్నద్ధమవుతున్న ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫారూఖ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి స్ఫూర్తి ఫౌండేషన్ చూపిస్తున్న ఔదార్యం అభినందనీయం. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల ఆశయాలను నెరవేర్చే మార్గంగా నిలుస్తాయన్నారు.ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆర్. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, పేద విద్యార్థులకు విద్యలో ముందడుగు వేయించాలన్న లక్ష్యంతో పుస్తకాలు అందజేస్తున్నాం. ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ వరకు ప్రతి సంవత్సరం రూ.12,000 స్కాలర్‌షిప్ లభిస్తుంది. అందుకే విద్యార్థులు పట్టుదలతో చదివి విజయం సాధించాలని కోరుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ కోశాధికారి ఆకుల శ్రీకాంత్, సభ్యులు వీరిశెట్టి వినోద్, ఉపాధ్యాయులు సాంబయ్య, ఊక లక్ష్మయ్య, రాణి, మహేందర్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కార్యక్రమాన్ని అభినందించారు.

## హై వోల్టేజ్ విద్యుత్ సరఫరా విజ్ఞాన్ స్కూల్లో 3 లక్షల టీవీ విలువైన ధ్వంసం కరెంట్ అధికారులు కనికరించండి

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 02 నవభూమి :** ఎల్లారెడ్డిపేట ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గల విజ్ఞాన్ స్కూల్ ఏరియాలో హాయ్ వోల్టేజ్ విద్యుత్ సరఫరా ప్రకారం కావడంతో విజ్ఞాన్ స్కూల్లో గల 65 ఇంచుల ఈంచుల ఎల్ ఈ డి టచ్ స్క్రీన్ టివి సుమారు రెండు లక్షల డెబ్బై వేల రూపాయల టివి, బోర్ మోటార్ స్టార్టర్ కాలిపోయి 3 లక్షల ఆస్తి నష్టం జరిగింది గతంలో కూడా పలుసార్లు హై విద్యుత్ సరఫరా హైఓల్టేజ్ సరఫరా అవుతుందని సెక్స్ అధికారికులకు చెప్పిన కూడా పట్టించుకోలేదు అదనపు ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేయాలని కోరిన సెస అధికారి పట్టించుకోవడంలేదని చాలాసార్లు చెప్పిన ప్రయోజనం లేకుండా పోయింది సెస్ అధికారి స్పందించి అదనపు ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు ఘనసన్మానం

**మహదేవపూర్, ఆగస్ట్ 02, నవభూమి:** కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముల్కల శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. సూరారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముల్కల శ్రీనివాస్ రెడ్డిని అభినందించి సన్మానించారు. రైతుల సమస్యలు ఏవైనా రైతుల పక్షాన ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించే దిశగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ములకల రమేష్ రెడ్డి, తులసి మహేష్, ఒడేటి లచ్చిరెడ్డి, నాగుల బాపురెడ్డి, చల్ల మహేష్, బండం తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్ ఆదివారం 03, ఆగస్టు ,2025

# ఆలయాల్లో రాజకీయలు చేయొద్దు



**మెదక్ నవభూమి ప్రతినిధి:** తెలంగాణాలో ప్రస్తుత ప్రభుత్వం వద్ద కనీసం దేవాదాయ శాఖ అదీనం లో ఉన్న ఆలయాల్లో దూప దీపనైవేద్యాలకు డబ్బులు లేవనీ ప్రజలు చెందాలు వేసి నిర్మించుకొని అభివృద్ధి చేసుకున్న ఆలయాలను దేవాదాయ శాఖ లో విలీనం చేయడం హేయమైన చర్య అని మెదక్ ఎంపి రఘు నందన్ రావు అన్నారు. శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయాన్ని దేవాదాయ శాఖ అధికారులు ఉదయం వచ్చి ఆలయ కార్యాలయానికి, హుండికి, సత్రానికి సిల్ వేశారు. ఆలయాన్ని దేవాదాయ శాఖ లో విలీనం చేయద్దు అంటూ బిజెపి ఆద్వర్యం లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా మెదక్ ఎంపి రఘునందన్ రావు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిరసన కార్యక్రమం లో భాగంగా ఆలయం నుండి రాందాస్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతు గతం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మెదక్ లోని వేణు గోపాల స్వామి ఆలయాన్ని దేవాదాయ శాఖ అధీనం లోకి తీసుకొని ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. ఇప్పటికీ ఆలయంలో దీపం పెట్టే నాథుడే కరువయ్యాడనీ అన్నారు. ఇప్పుడు ప్రజలు గత యాభై ఏళ్లు గా అంచలంచెలుగా అభివృద్ధి చేసుకున్న కోదండ రామాలయాన్ని దేవాదాయ శాఖ లో విలీనం చేయడం హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయాన్ని దేవాదాయ శాఖ లో విలీనాన్ని ప్రభుత్వం విరమించు కోవాలని రెండు రోజుల్లో దేవాదాయ శాఖ మంత్రి, కమీషన్ ను కలిసి మాట్లాడుతానని తెలిపారు. అయిన అధికారులు స్పందించకుంటే రాముని భక్తునిగా అందరితో పాటు పోరాటానికి సిద్ధం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా అద్యక్షులు మల్లేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, ఆలయ అద్యక్షులు బండ నరేందర్, బిజెపి శ్రేణులు ఉన్నారు.

## ముక్తాపూర్‌లో ఘనంగా కంఠమహేశ్వరుడికి బోనాలు

బోనం ఎత్తుకున్న యువతులు





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 02:** పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్ లో శనివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో కంఠమహేశ్వర స్వామి సురబాంబ దేవికి బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో నైవేద్యాన్ని వండుకొని సాంప్రదాయ దుస్తులను ధరించి బోనాలను సుందరంగా అలంకరించుకొని పోతరాజుల విన్యాసాల మధ్య డప్పు వాయిద్యాల తో నగర పురవీధుల గుండా బోనాల ఊరేగింపు వెళ్లి బోనాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మనుకుంట్ల బాలచంద్రం గౌడ్. మాజీ ఎంపీటీసీ గుండ్ల హరి శంకర్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు పుట్టపాక బాలయ్య గౌడ్, చెన్నకేశవ స్వామి దేవాలయ చైర్మన్ గుండ్ల రమేష్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ సిద్ధగోని రాజ మల్లేష్ గౌడ్, గౌడ సంఘం ఉప అధ్యక్షులు మునుకుంట్ల బాలరత్నం గౌడ్, కార్యదర్శి గుండ్ల దర్శన్ గౌడ్, సభ్యులు ఇట్ట మోని మహేష్ గౌడ్, పుట్టపాక రమేష్ గౌడ్, ఉదుగు బాలయ్య గౌడ్, మణికుంట్ల చంద్రమౌళి గౌడ్, కారింగు శ్రీనివాస్ గౌడ్, కొత్తపాక రాజు గౌడ్, పుట్టపాక అశోక్ గౌడ్, మునుకుంట్ల పాండుగౌడ్, తదితరులు పాల్గొన్నారు

## వరిడ్రం లీడర్ వెదజల్లే పద్ధతిలో వివిధ రకాల కలుపు నివారణకు చర్యలు నివారణకు చర్యలు






**పెన్‌పహాడ్ ప్రతినిధి ఆగస్టు 2 (నవభూమి):** మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మల్లవరపు ఆరోగ్య రాజు వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి.వారు సాగుచేసిన వరి డ్రం సీడర్ ,వెదజల్లే పద్ధతి లో వివిధ రకాల కలుపును గుర్తించార. వాటిలో ముఖ్యమైనవి తుంగ,నక్క తోకల గడ్డి, ధారక వాటి నివారణకు తుంగ కు బెంటాజోన్ 48% (బాసాగ్రామ్) 800 మిల్లీ లీటర్లు ఎకరానికి, నక్క తోకల గడ్డికి ఫెనోక్సాప్రాప్-పి-ఇథైల్ (రైస్టర్) 250 మిల్లి లీటర్లు ఎకరానికి, దారకకి ట్రయాఫమోన్ 20% మరియు ఇథాక్సిసల్ఫ్యూరాన్ 10% (కౌన్సిల్ ఆక్టివ్ ) 90 గ్రాములు ఎకరానికి అలాగే అన్ని రకాల అన్ని రకాల కలుపు నివారణకు నామిని గోల్డ్ పిచికారి చేసుకోవాలని తెలిపారు. నారు పెంచి నాటు వేసే పద్ధతిలో నారు కొనలను ఉంచడం వలన కాండము తలచే పురుగు మరియు ఆకు ముడత పురుగు ల గుడ్లు నివారించవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ గారు, కోడి మురళి,పి ప్రణయ్ రైతులు పాల్గొన్నారు

## రేషన్ కార్డులు పంపిణి చేసిన మండల కాంగ్రెస్ నాయకులు

**వీపనగండ్ల, ఆగస్టు 3 నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు,గృహలక్ష్మి పత్రాలు, కళ్యాణ లక్ష్మి చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,,, అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం ప్రజా పాలన ప్రభుత్వం లో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.రేషన్ కార్డు జయసుధ కు,ఇంటి నిర్మాణగృహ లక్ష్మి పత్రం పద్మ కు,లక్ష్మి కి కళ్యాణ లక్ష్మి చెక్కు అందుకున్నారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ వరలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, ఎస్ రవీందర్ రెడ్డి, నారాయణరెడ్డి, బాల్ రెడ్డి,బసవరాజ్ గౌడ్, పాము రాజశేఖర్, వెంకట రాజయ్య, చక్ర వెంకటేష్, రఘు, డిజె శివ తదితరులు పాల్గొన్నారు.





## కోదండ రామాలయాన్ని దేవదాయ శాఖలో

# విలీనం చేయడం దుర్మార్గమైన చర్య

- దేవాదాయశాఖ తక్షణమే విలినాన్ని విరమించుకోవాలి
- విలీనాన్ని నిరసిస్తూ ఆలయం ముందు రాస్తా రోకో
- మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



**మెదక్ నవభూమిప్రతినిధి :** మెదక్ పట్టణభక్తుల మనోభావాలు దెబ్బ తీసేలా కొదండ రామాలయాన్ని దేవాదాయ శాఖలో విలీనం చేయడం దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విలీనాన్ని వెనక్కి తీసుకోకుంటే అఖిలపక్షం ఆధ్వర్యంలో ఉద్యమం ఉదృతం చేస్తామనీ హెచ్చరించారు. మెదక్ జిల్లా కేంద్రంలోని కొదండ రామాలయాన్ని దేవాదాయ శాఖలో విలినాన్ని నిరసిస్తూ శనివారం రామాలయం ముందు రహదారిపై బీఆర్ఎస్ నాయకులు, భక్తులతో బైటాయించి రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిమాట్లాడుతూ పట్టణ ప్రజలు,భక్తుల విరాళాలతో గత 49 సంవత్సరాల క్రితం నిర్మించు కున్నదేవాలయానికి ప్రభుత్వం నేటి వరకు ఎలాంటి సహాయ సహకారాలు అందించ లేదన్నారు.దినదినాభివృద్ధి చెందిన రామాలయంలో ప్రతి సంవత్సరంసీతారాముల కల్యాణం, వేడుకలతో పాటు శ్రావణ మాస తదితర పూజలు భక్తుల సహకారంతో పాటు దేవాలయ కమిటీ ఆద్వర్యంలో ఘనంగా కొనసాగుతున్నా యన్నారు.ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఉదయం 7 గంటలకు పోలీసుల బందోబస్తుతో దేవాదాయ శాఖ అధికారులు దొంగల్లా హుండీతో పాటు ధర్మ సత్రాన్ని సీజు చేయడం సరికాదన్నారు. ఇట్టి ఆలోచననుదేవాదాయశాఖ తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం శిధిలావస్థలో గల దేవాలయాలను పట్టించుకోకుండా భక్తుల సహకారంతో అభివృద్ధి చెందిన దేవాలయాలను స్వాదినం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం కక్ష్య సాధింపు చర్యలతోనే శ్రీ కొదండ రామాలయాన్ని విలీనం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం కుట్ర పూరితంగానే దేవాదాయశాఖకు అప్పగించిందని, దీనిపై న్యాయ పోరాటం చేస్తామన్నారు.రాజకీయ కక్ష్య సాధింపులో భాగంగా భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, జడ్పీ మాజీ ఉపాధ్యక్షురాలు లావణ్యరెడ్డి,పట్టణ కన్వీనర్ మామిళ్ల. ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,న్యాయవాది.జీవన్ రావు,మాజీ కౌన్సిలర్లు జయ రాజు,ఆర్కే శ్రీనివాస్, మాయ. మల్లేశం, విజయలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు ఆంజగౌడ్ , శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కిష్టయ్య,ఆంజనేయులు, శంకర్, తుమ్మ లక్ష్మీనారాయణ, శ్రీనివాస్,మోహన్, గట్టేష్, నగేష్, ఇస్మాయిల్, నరేందర్ రెడ్డి, కిష్టారెడ్డి,బిఆర్ఎస్ యువనాయకులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆగస్టు - 7 చేనేత దినోత్సవం రోజున కార్మికులకు

# రావలసిన త్రిఫ్ట్ డబ్బులు అందించాలి





**సిరిసిల్ల ఆగస్టు 2 నవభూమి బ్యూరో :** కోడం రమణ - పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ రావుకి వినతి పత్రం అందజేత బి.వై. నగర్ లోని చేనేత జౌళి శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ రావువచ్చిన సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వారిని కలిసి సిరిసిల్ల మరియు టెక్స్టైల్ పార్క్ పవర్లూమ్ వస్త్ర పరిశ్రమలలో పనిచేస్తున్న పవర్లూమ్ కార్మికులు వార్పిన్ , వైపని మరియు అనుబంధ రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న 10% యారన్ సబ్సిడీ , త్రిఫ్ట్ పథకం , వర్కర్ టు ఓనర్ మరియు కార్మికుల ఉపాధి , సంక్షేమానికి సంబంధించిన పలు సమస్యలను తెలియజేసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వారికి అందించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ గారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం ఉత్పత్తి చేయిస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరలకు సంబంధించి పవర్లూమ్ కార్మికులతో పాటుగా వార్పిన్ , వైపని అనుబంధ రంగాల కార్మికులందరికీ 10% యారన్ సబ్సిడీని వర్తింపజేయాలని , మే నెలతో ముగిసిన త్రిఫ్ట్ పథకానికి సంబంధించి కార్మికులకు రావాల్సిన డబ్బులను కాలయాపన చేయకుండా ఆగస్టు 7 చేనేత దినోత్సవం రోజున కార్మికుల అకౌంట్లలో జమ చేయాలని కొత్తగా ప్రారంభించిన త్రిఫ్ట్ పథకాన్ని వెంటనే అమలు చేసి జూన్ నెల నుండి డబ్బులు కట్టుకునే విధంగా అవకాశం కల్పించాలని 2023 సంవత్సరం 10% యారన్ సబ్సిడీ డబ్బులు టెక్స్టైల్ పార్కు కార్మికులకు తగ్గించకుండా మీటర్ కు 1- 42 పైసలు అందించాలని అదేవిధంగా సిరిసిల్లలో సబ్సిడీ డబ్బులు రానటువంటి ఇతర రాష్ట్రాల కార్మికులందరికీ వెంటనే అందించాలని అదేవిధంగా వర్కర్ టు ఓనర్ పథకాన్ని వెంటనే పూర్తి చేసి కార్మికులకు అందించాలని మరియు కార్మికుల ఉపాధి సంక్షేమానికి సంబంధించి కార్మికులతో ఒక సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి సమస్యలన్నీ పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు ప్రభుత్వం తమ గొప్పల కోసం కార్మికులను ఇబ్బంది పెట్టకుండా ఆగస్టు - 7 చేనేత దినోత్సవం రోజున త్రిఫ్ట్ పథకం డబ్బులు అందించాలని లేకుంటే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని అన్నారు చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ గారిని కలిసిన వారిలో వార్పిన్ యూనియన్ అధ్యక్షులు సిరిమల్ల సత్యం , బెజుగం సురేష్ ,చింతకింది సుధన్ , దోమల రామ్ తదితరులు ఉన్నారు

## వికలాంగులకు ప్రభుత్వం 6వేల పెన్షన్ ఇవ్వాలి

# రేవంత్ రెడ్డి కేసీఆర్ ఇద్దరు భూస్వాములే

**చేవెళ్ల, ఆగస్టు 02, నవభూమి :** ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పెన్షన్ 6 హామీని వెంటనే అమలు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షన్ ఇవ్వచేత కాకపోతే కుర్చిదిగి ఇంటికాడ కూర్చోవాలని ఎద్దేవా చేశారు. రాజేంద్రనగర్, చేవెళ్ల నియోజకవర్గాల ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ పట్టణకేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాలులో జరిగిన వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహాగర్జన సన్నాహక సదస్సు కార్యక్రమంలో మందకృష్ణ మాదిగ రేవంత్ కేసీఆర్ లను విమర్శించారు. ఈ కార్యక్రమానికి రెండు నియోజకవర్గాల నుండి వికలాంగులు, వితంతువులు, వృద్దులు, ఒంటరి మహిళలు ప్రజలు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా ఎమ్మార్పిఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ వికలాంగులకు 6వేలు, వృద్దులకు, వితంతువులు, ఒంటరి మహిళలకు 4వేలు ఇస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని వెంటనే అమలు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షన్ ఇవ్వచేత కాకపోతే కుర్చిదిగి ఇంటికాడ కూర్చో హైద్రాబాద్ పర్యటన సభ వికలాంగుల కోసమే.ఈ సభను విజయవంతం చెయ్యండి. మన పెన్షన్ కోసం మనమే కొట్లాడలే. మనం అడగకపోతే పెన్షన్ రాదు, అడగకపోతే మరో 20 నెలలు నష్టపోతామని, ఎమ్మార్పిఎస్ వికలాంగులకోసం 18 సంవత్సరాలుగా నిరంతర పోరాటం చేస్తుందని, మీ కోసం ఎంతదూరమైన వస్తానని భరోసా ఇచ్చారు. అధికారపేక్షతో కాంగ్రెస్, బిఆరెస్ పార్టీలు రెండు పోటాపోటిగా హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని అన్నివర్గాల వికలాంగులు, వృద్దులు, వితంతువులు, ఒంటరిమహీళలను ప్రజలను నిండా మోసం చేసిందని అన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 200 లు పెన్షన్ ఉండేదాని తెలిపారు. పెన్షన్ లు పెంచాలని ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డితో చర్చించి 500 లకు పెంచడం జరిగిందని అన్నారు. బిఆరెస్ ప్రభుత్వంలో 1000 రూ పాయాలు ఉన్నదని, ఎమ్మార్పిఎస్ పోరాటంతో కెసిఆర్ 3000 పెంచారని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అవుతుందని ఇప్పటికి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తూవస్తుందని అన్నారు. ఇప్పటికైనా మనము ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోతే ఇంకో 20 నెలలు నష్టపోతామని అన్నారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ ఇద్దరు భూస్వాములేనని, వారికీ పేదల కష్టాలు ఎలా తెలుస్తాయని ఎద్దేవా చేశారు. ఆ ఇద్దరికీ వందల ఎకరాల భూములు ఉన్నాయని, వారు పుట్టుకతోనే భూస్వాములని అన్నారు. మొన్న రేవంత్ రెడ్డి రైతుబందు 23వేల కోట్లు రైతులకు ఇచ్చామని అంటున్నడు దానిపై ఇంకా 10 వేల కోట్లు పెంచాలని అంటున్న కేసీఆర్ పెన్షన్ లు పెంపు గురించి ఎందుకు మాట్లాడటం లేదని విమర్శించారు. ఆ నిధులు ఎవడబ్బసొమ్ము కాదని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వికలాంగ, వృద్దులు, వితంతువులు బీడీ కార్మికుల పెన్షన్ డబ్బులు దోచి భూస్వాములకు పంచారని తీవ్ర విమర్శించా రు.వికలాంగుల సమస్యలపై 18 ఏళ్లుగా పోరాటం చేస్తున్నదని తెలిపారు. పక్క రాష్ట్రం ఏపీలో చంద్రబాబు నాయుడు ఎన్నికలో హామీ ఇచ్చిన విధంగా 3 నెలల పెన్షన్ 18 వేల రూపాయలు ఒకే విడతలో ఇచ్చారని, కాని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలైన అమలు చేయకుండా ప్రజలను దగా చేశాడని మండిపడ్డారు. నెలంతా పెన్షన్ మీద అదారపడే పేదలు, వికలాంగులు, వృద్దులు వితంతువులు పెన్షన్ కోసం నెలంతా ఎదురు చూడాల్సి వస్తున్న పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని ఎద్దేవా చేశారు. ఈ 20 నెలల్లో పాత పెన్షన్లుపెంచలేదని కొత్తవి ఇవ్వలేదని విమర్శించారు. ఆగస్టు 13 న సభను విజయవంతం చెయ్యాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర, రంగారెడ్డి జిల్లా నాయకులు, చేవెళ్ల, రాజేంద్రనగర్ నియోజకవర్గాల వికలాంగులు, వితంతువులు, వృద్ధులు, ప్రజలు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మందకృష్ణ మాదిగ రెండు నియోజకవర్గాల మండల, నియోజకవర్గ అధ్యక్షులు, నాయకులతో సమీక్ష జరిపారు.







## ఓబీసీ ధర్నాకు తరలి వెళ్లిన బిజెపి ఓబీసీ మోర్చా నేతలు



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 2:-** హైదరాబాద్, ఇందిరా పార్కు వద్ద ధర్నాకు బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు శనివారం తరలి వెళ్లారు. కామారెడ్డి సభలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బిసి డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు మిర్యాలగూడ నుంచి నాయకులు తరలి వెళ్లారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీలంతా ఏకమై కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనం మదన్మోహన్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు బొట్టు సోములు ఎం.కృష్ణంరాజు యాదవ్ డి.రాజశేఖర్, దైద రవి, బంటు శ్రీను, శేఖర్ పాల్గొన్నారు

## రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

జాతీయ దళిత మోర్చా కార్యవర్గ సభ్యుడు వేముల అశోక్



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 02:** పురపాలక కేంద్రంలోని శనివారం కర్నాటి కల్యాణ వేదికలో బిజెపి మండల. స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలను ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజలకు అందుతున్న కేంద్ర సంక్షేమ పథకాలను వివరించే జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలుపు స్థానాల్లో కైవసం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాల్సిన బాధ్యత ఎంతో ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యనం శివ,అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ , జిల్లా కౌన్సిలర్ నెంబర్ పల్లె కాడి బసవయ్య ,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి , గంజి బసవలింగం , చెరుకు వెంకటేష్ , గుండ్ల రాజు యాదవ్ ఉపాధ్యక్షులు సూర్వి శ్రీనివాస్ గౌడ్ ,బోదాస్ మల్లేష్, ప్రధాన కార్య దర్శులు ముద్దం హరీష్ ,కేసారం కృష్ణారెడ్డి శ్రీనాథ్,ఏలి శ్రీనివాస,గొలనుకొండ ప్రభాకర్,గుమ్మి దామోదర్ రెడ్డి,వస్పర్ లింగయ్య,బోడిగి నాగార్జున గౌడ్,ఉడతల వేణు,సతీష్, శివకుమార్,నరేందర్,రాకేష్,యుగంధర్, చంద్రవాస్,భగవాన్, మల్లారెడ్డి,వెంకట్ రెడ్డి,లచ్చిరెడ్డి, దామోదర్ రెడ్డి, రాకేష్, నరేందర్, వెంకటస్వామి, లింగయ్య, మనీష్, శ్రవణ్ గౌడ్ ,వెంకటేష్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రైతుల కోసం ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ నిధి పథకం ద్వారా 20వ విడత నిధులు విడుదల



**నేరేడుచర్ల ఆగస్ట్ 2 నవభూమి ప్రతినిధి:** మన భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్ వారణాసిలో బటన్ ఆన్ చేసి దేశవ్యాప్తంగా రైతుల కోసం ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ నిధి పథకం ద్వారా 20 వా విడత నిధులు విడుదల చేసిన సందర్భంలో పాలకీడు మండలంలోని గుడుగుంట్ల పాలెం రైతు వేదిక దగ్గర రైతులతో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రమావత్ నరి నాయక్ ఈ ప్రాంత రైతుల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చూడడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో స్థానిక రైతులు బెజ్జం సైదులు దిద్దుకుంట్ల బింద రెడ్డి వెంకట్ రెడ్డి మరికొంతమంది రైతులు పాల్గొని నరేంద్ర మోడీ కార్యక్రమాన్ని అభినించడం జరిగింది పాలకీడు మండలంలో నీ ఐదు ఎకరాలు లోపల ఉన్న ప్రతి రైతు కుటుంబానికి ఒక్కరికి సంవత్సరానికి 6000 చొప్పున మూడు విడతలలో భాగంగా ఈ యొక్క నిధులు మీ బ్యాంకు ఖాతాలో 2000/ జమ చేయడం జరిగింది భారత్ మాతాకీ జై జై కిసాన్ జై జవాన్

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం

**సిరిసిల్ల ఆగస్టు 2 నవభూమి బ్యూరో :** వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య . కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ పెరోజ్ పాషా. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి తోలి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలి. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కోనరావుపేట మండల కేంద్రంలో 12 లక్షల 92 వేల 500 రూపాయల 40 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ .మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ నాగరాజు. లింబయ్య. ప్రభాకర్ రెడ్డి. అజీమ్ పాషా. వెంగిలి వెంకటి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేపూరి గంగాధర్. గొట్టే రుక్మిణి. బొర్రా రవీందర్. భూమేష్ గౌడ్. మాజీ సర్పంచులు కచ్చకాయల బాలరాజు. నందు గౌడ్. సోషల్ మీడియా మండల అధ్యక్షుడు వినయ్. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలు. మాజీ ఎంపిటీసీలు చారి.అన్ని గ్రామాల అధ్యక్షులు . పాల్గొనడం జరిగింది



నవభూమి
www.navabhoomi.in
8 హైదరాబాద్ ఆదివారం 03, ఆగస్టు ,2025



# కార్మికుల భద్రతను గాలికి వదిలేసిన సింగరేణి యాజమాన్యం

**రామకృష్ణాపూర్-నవభూమి:**కార్మికుల భద్రతను గాలి వదిలేసిన సింగరేణి యాజమాన్యానిదే భాద్యతని మాజీ చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ మండిపడ్డారు. శుక్రవారం మందమర్రి డివిజన్లోని కెకె 5 గనిలో జరిగిన ప్రమాదంలో శ్రావణ్ కుమార్(32) మరణించారు. శనివారం స్థానిక ఏరియా ఆసుపత్రికి శ్రావణ్ మృతదేహాన్ని బాల్క సుమన్ పార్టీ నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

అనంతరం బాల్క సుమన్ మాట్లాడుతూ ఇది పూర్తి స్థాయిలో కార్మికుల భద్రతను గాలికి వదిలేసినటువంటి సింగరేణి యాజమాన్యానిదే బాధ్యతని, కేవలం ప్రొడక్షన్ పెరగాలే, లాభాలు అర్జించాలనే ఆలోచన తప్ప ఎక్కడ కూడా కార్మికుల భద్రతకు పెద్దపీట సింగరేణి యాజమాన్యం వేయలేదని అన్నారు.

ఈ ప్రభుత్వం కార్మికులు నష్ట పోవడానికి, కార్మికుల అకాల మరణాలకు కారణం అవుతుందని అన్నారు. ఈ 20 నెలల కాంగ్రెస్ పాలనలో కోల్ బెల్ట్ ఏరియాలో చాలా సంఘటనలు ఇటువంటివి జరిగియని,ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి కార్మికుల భద్రతకు పెద్ద పీట వేయాలని అన్నారు.

కార్మికుల ప్రాణాలు గాల్లో కలవకుండా వాళ్లను భద్రంగా చూసుకునే పరిస్థితి సింగరేణిలో రావాలని డిమాండ్ చేశారు.

# లయన్స్ క్లబ్ నేరేడుచర్లలో 2025-26 సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం



**నేరేడుచర్ల ఆగస్టు 02 నవభూమిప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి సభ్యత్వ నమోదు కార్యక్రమం క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన ప్రారంభం జరిగింది. చార్టెడ్ ప్రెసిడెంట్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ లయన్ కొణతం సీతారామరెడ్డికు సభ్యత్వం అందజేస్తూ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి మాట్లాడుతూ, "లయన్స్ క్లబ్‌లో సభ్యత్వం అనేది సేవా మార్గాలకు ఒక ద్వారం. సేవ చేయడం ద్వారా కలిగే మానసిక సంతృప్తి అమూల్యమైనది. అందరూ ఈ సంస్థలో చేరి సమాజానికి సేవ చేయాలి" అని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ లయన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లయన్ షేక్ యూసుఫ్, సభ్యులు చిలక రాజు శ్రీను, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇంటి తాళం పగలగొట్టి దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

**5000 రూపాయలు ఒక తులం బంగారం స్వాధీనం**

**పెన్‌పహాడ్ ఎస్ఐ కస్తాల గోపికృష్ణ**




**పెన్‌పహాడ్ నవభూమి:-**మండల పరిధిలోని మేఘ్యా తండా గ్రామపంచాయతీ కేవల తండాలో ధరావత్ మణి రామ్ వయస్సు:40 సం.లు అను అతను తేది:28.07.2025 రోజున ఉదయం 11.00 గంటలకు పెన్ పహాడ్ మండలం కేవుల తండా గ్రామం లో లకవాత్ లక్ పతి ఇల్లు తాళం వేసి ఉండటం గమనించి అట్టి ఇంటిలోకి ధరావత్ మణి రామ్ గోడ దూకి లోపలి వెళ్లి ఇంటి తాళంను గడ్డ పారాతో పగులగొట్టి అట్టి ఇంటిలో ఉన్న ఒక తులం బంగారం మరియు 5000 నగతు ను దొంగిలించుకొని దొంగ సోత్తుతో పారిపోయినాడు. లఘుపతి యొక్క పిర్యాదు మేరకు గోపి కృష్ణ కేసు నమోదు చేసి విచారణ లో బాగంగా క్లూస్ ఆదరంగా ఈ రోజు నేరస్తుడిని తన సొంత గ్రామమైన తులజారావు పేట్ లోని తన ఇంటి వద్ద ఉండగా అతని వద్ద నుండి దొంగ సొత్తు ని రికవరీ చేసి %జ×% రాజశేఖర్ అధ్వర్యంలో నిందుతుడిని రిమాండ్ కు తరలించినారు

# మిర్యాల జన్మదిన వేడుకలు పేదలకు బియ్యం పంపిణీ



**రామగిరి, ఆగస్టు 02 నవభూమి న్యూస్:** సెంటినరీ కాలనీలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకేఎస్ యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజీ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో పేదలకు 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. కొమిరే దుర్గమ్మ అనే వృద్ధురాలు ఇటీవలమృతి చెందగా నిరుపేదలైన ఆమె కోడలు రాజమ్మ, లక్ష్మీలకు ఈ బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో పాశం శ్రీనివాస్ రెడ్డి,పింగిలి సంపత్ రెడ్డి,బోయినపల్లి శ్రీకాంత్ రావు, వీరగోని సంతోష్ గౌడ్,నడిపెల్లి ప్రదీప్ రావు,బొడిగ క్రాంతి కుమార్,రాజశేఖర్ రెడ్డి,కిరణ్ కుమార్,చిరంజీవి, గండి శ్రీనివాస్,రాము, మారుతి, సురేందర్రావు,కేశవరావు, ఒర్రె సురేష్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు లబ్ధిదారులకు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వీపనగండ్ల ఆగస్టు 3 నవభూమి:** వీపనగండ్ల మండలం నాగర్ల బండ తండ చెందిన తాండవాసులకు ఇందిరమ్మ ఇంటి పట్టాలు అందజేసిన కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ నాయక్, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,, కాంగ్రెస్ ప్రభుత్వం పేదోళ్ల సొంత ఇంటి కల సహకారం కోసం ఎంతోమంది నిరుపేద కుటుంబాలు ఇందిరమ్మ ఇండ్ల పథకాల కోసం ఎదురుచూస్తున్నటువంటి పేద ప్రజలకు లబ్ధి చెందిన వారికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను నూతన రేషన్ కార్డులను అందిస్తున్నారని అన్నారు. మంజూరైన ఇళ్ల పట్టాలు రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, బాల్ రెడ్డిడి, వెంకట్ రాజయ్య, వెంకటస్వామీ , వివిధ కాంగ్రెస్ పార్టీ గ్రామాల నాయకులు ఆ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్బంధాలతో

# ప్రతిపక్షాల గొంతు నొక్కలేరు



**చిన్నంబావి ఆగస్టు 2 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇదెక్కడి న్యాయం మీరు మా చిన్నంబావి మండలానికి మంచి కార్యక్రమానికి వస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలుగా మేమంతా స్వాగతిస్తాం కానీ మీ పర్యటనను అడ్డుకుంటామని మేము ఎక్కడ చెప్పలేదు అయినా మమ్మల్ని అక్రమంగా పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లి నిర్బంధం చేస్తున్నారు ఇదెక్కడి న్యాయం ఉప ముఖ్యమంత్రి ఈ చిన్నంబావి మండలంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి వాటిని నెరవేర్చ బాధ్యత మీదే కదా వాటిలో శ్రీశైలం నిర్వాసితులకు 98 జీవోను అమలుపరిచి ఉద్యోగాలు ఇవ్వచ్చు కదా, చివరి ఆయకట్టు ప్రాంత రైతులైన చిన్నంబావి మండల రైతులకు సాగునీరు లేక అష్ట కష్టాలు పడుతూ పంట దిగుబడి రాక ఎన్నో ఏళ్ల నుండి సాగునీటి కోసం కాలువల వెంబడి పడిగాపులు కాస్తున్నారు, సింగోటం నుండి గోపాలదిన్నె రిజర్వాయర్కు లింకు కెనాల్ ను త్వరగా పూర్తిచేసి రైతులకు సాగునీరు పుష్కలంగా ఇవ్వచ్చు కదా ఇలా అతి ముఖ్యమైన సమస్యలను చిన్నంబాయి మండలానికి తీరుస్తే బాగుంటది కదా ఇలా అక్రమ నిర్బంధాలు అరెస్టులు ఎందుకు చేయాలి ప్రతిపక్ష పార్టీల నాయకుల గొంతులు నొక్కలేరు అధికారం ఉందని ఎప్పుడు పడితే అప్పుడు అక్రమ అరెస్టులు చేయిస్తే భవిష్యత్తులో మీకు ప్రజల చేత సరైన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా అబద్ధాలతో కాలయాపన చేస్తూ నాటకాలు ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీరు ఎన్నిసార్లు అక్రమ అరెస్టులు చేయించిన గోడకు కొట్టిన బంతిలాగానే ప్రజల తరఫున మా గొంతు వినిపిస్తాం. చిన్నంబావి మండలంలో కరెంటు మీటర్లు జీరో బిల్లులు రానివారు 1000 మందికి పైగా ఉన్నారు మీరు విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్నారు కాబట్టి ఈ సమస్యను పరిష్కరించే దిశగా పనిచేయాలని కోరుతున్నాము. ప్రజా శ్రేయస్సు కోసం ఎన్ని అక్రమ నిర్బంధాల కైనా మేము సిద్ధం అధికారం మీకు శాశ్వతం అని విర్రవీగుతున్నారు మీ అధికారాన్నీ గద్దె దించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి ప్రజలు మీకు తగిన విధంగా బుద్ధి చెబుతారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి చేతనైతే స్థానిక సంస్థల ఎన్నికలను పెట్టి చూడండి మీ చేతగానితనం ఏందో ప్రజలు బ్యాలెట్ బాక్స్ లలో చూపిస్తారు అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్ నాయకులు దేగ శేకర్ యాదవ్ సింగిల్ విండో డైరెక్టర్, బిజెపి నాయకులు మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, తగరం నరసింహా , కత్తి జానీ , గొందిమల్ల వెల్టూర్ సాధన సమితి నాయకులు పెద్ద మల్లయ్య కురవ వీరిని అరెస్టు చేయడం జరిగింది

# పింఛన్‌దారులకు కష్టాలు



**భువనగిరి నవభూమి:-**సామాజిక భద్రతా పింఛన్‌దారులను ఫేస్ రికగ్నైజేషన్ కష్టాలు వేధిస్తున్నాయి. ఇన్నాళ్లు వేలిముద్రల ద్వారా తీసుకున్న పింఛన్‌కు ఇక నుంచి ముఖ ఆధారిత హాజరు అమలు చేస్తుండడంతో తిప్పలు తప్పడంలేదు. సాంకేతిక సమస్యలు ఓ వైపు, నెట్‌వర్క్ లేక మరోవైపు పంచాయతీ కార్యదర్శులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెల ఆసరా పింఛన్ అందిస్తోంది. అయితే వేలి ముద్రల ద్వారా ఆసరా పింఛన్ పొందుతున్న వారు నూతనంగా ఈ నెల నుంచి ముఖ గుర్తింపు హాజరు తీసుకోవాల్సి ఉంటుంది. వృద్ధులకు సరిగా నమోదుకాకపోవడంతో తంటాలు పడుతున్నారు. గంటల తరబడి నిరీక్షణ భువనగిరి మండలంలోని 34 గ్రామపంచాయతీల పరిధిలో 6,382 వివిధ రకాల సామాజి క భద్రతా పింఛన్‌దారులు ఉన్నారు. మూడు గ్రామాలకు ఒకరు చొప్పున పంపిణీ చేయాల్సి ఉంటుంది. మూడు గ్రామాల్లో షెడ్యూల్ ప్రకా రం పింఛన్‌దారుల ముఖ ఆధారిత హాజరు సేకరించేందుకు ఉదయం 9.30గంటలకు గ్రామపంచాయతీకి చేరుకుంటున్నారు. సాంకేతిక కారణాలతో వృద్ధుల హాజరు నమోదు కావడంలేదు. ఒక్కొక్కరికి 10 నుంచి 15సార్లు తీసుకోవాల్సి ఉండగా, దాదాపు 40 నిమిషాల సమయం కేటాయించాల్సి వస్తోంది. దీంతో వృద్ధులు, దివ్యాంగులు గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. గ్రామాల్లో నెట్‌వర్క్ సమస్య కూడా ఉండడంతో ఇబ్బందులు తప్పడంలేదని పంచాయతీ కార్యదర్శులు పేర్కొంటున్నారు. తమకు పాత విధానం ద్వారానే వేలి ముద్రలు తీసుకుని పింఛన్లు అందజేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు. ఈ విషయమై స్థానిక ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాసను వివరణకోరగా డీఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.

# అనధికార సెలవులకు స్వస్తి

**సూర్యాపేట నవభూమి:-**ఏడాది నుంచి విద్యార్థుల హాజరును ముఖగుర్తిం పు ద్వారానే అమలుచేస్తున్నారు. ఉపాధ్యాయుల హాజరును కూడా ఉదయం, సాయంత్రం వేళల్లో నూతన విధానంలో అమలుచేయనున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర విద్యాశాఖ నుంచి జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు అందాయి. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో అమలుచేస్తున్నారు. అందుకోసం ఇప్పటికే ఉపాధ్యాయులు వారి ఫోన్లలో సంబంధిత యాప్‌ను రిజిస్ట్రేషన చేసుకున్నారు. ముఖగుర్తింపు ద్వారా నమోదయ్యే విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలు ఆన్‌లైన్ ద్వారా స్కూల్ కాంప్లెక్స్, మండల విద్యాశాఖాధికార్యాలయం, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంతో పాటు రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కార్యాలయానికి వెళ్లనున్నాయి. జిల్లాలో 881 పాఠశాలల్లో అమలు జిల్లాలోని 881 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ముఖ గుర్తింపు విధానం ద్వారా విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరును నమోదు చేస్తున్నారు. అన్ని స్థాయిల్లోని ఉపాధ్యాయులతో ఉపాధ్యాయేతర సిబ్బంది కలిపి 4,542 మంది విధులు నిర్వహిస్తున్నారు. వీరందరూ పాఠశాల పనిదినాల్లో ఉదయం సమయంలో ఒకసారి, పాఠశాల ముగిసే సమయంలో మరోసారి ముఖగుర్తింపు ద్వారా హాజరును నమోదు చేసుకోవాల్సి ఉంది. కాగా జిల్లాలో ఇప్పటివరకు 2,689 మంది ఉపాధ్యాయులు ముఖగుర్తింపునకు సంబంధించిన యాప్‌ను రిజిస్ట్రేషన చేసుకుని హాజరు నమోదుచేశారు. ఇంకా మిగిలిన వారు సోమవారం నమోదు చేసుకునే అవకాశముంది. అనధికారంగా గైర్హాజరయ్యే పంతుళ్లకు...ప్రభుత్వ పాఠశాలల్లో ముఖగుర్తింపు హాజరు విధానంతో అనధికారికంగా విధులకు గైర్హాజరయ్యే ఉపాధ్యాయుల ఆటలు ఇక చెల్లవు. మారుమూల ప్రాంతాల్లోని పలు పాఠశాలల్లో విధులు నిర్వహించే కొంతమంది ఉపాధ్యాయులు సరిగ్గా విధులు నిర్వహించడం లేదు. వారి సమయపాలన లేకుండా పాఠశాలకు రావడం, వెళ్లడం చేస్తున్నారు. కొంతమంది.. ఉపాధ్యాయులు సెలవులు పెట్టకుండా గైర్హాజరవుతున్నారు. మరుసటి రోజు హాజరు రిజిస్టర్‌లో సంతకాలు చేస్తున్నారు. ఇలాంటి విధానాలకు ముఖగుర్తింపు ద్వారా స్వస్తి చెప్పే అవకాశాలు ఉన్నాయి. ఉదయం పాఠశాల సమయంలో ఒకసారి, సాయంత్ర పాఠశాల ముగిసిన తర్వాత మరోసారి వారి ఫోన్లలో రిజిస్ట్రేషన చేసుకున్న యాప్‌లో హాజరును నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో గైర్హాజరైతే ఖచ్చితంగా దొరికేపోయే అవకాశం ఉంది. పాఠశాలలకు జియోట్యాగింగ్ జిల్లాలోని




అన్ని ప్రభుత్వపాఠశాలలకు జియో ట్యాగింగ్ చేశారు. తాజాగా ఉపాధ్యాయుల హాజరును ముఖగుర్తింపు ద్వారా అమలుచేసే విధానంలో ప్రభుత్వం యాప్‌ను రూపొందించింది. దీంతో పాఠశాల పరిధి యొక్క అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా జియోట్యాగ్ చేశారు. దీంతో ఉపాధ్యాయులు పాఠశాల పరిధిలో ఉండి సంబంధిత యాప్‌లో ముఖగుర్తింపు ద్వారా వారి హాజరును నమోదు చేస్తేనే నమోదవుతుంది. ఇతర ప్రాంతాల్లో ఉండి ముఖ గుర్తింపు ద్వారా హాజరు నమోదు చేసే అవకాశాలు లేవు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు ముఖగుర్తింపు హాజరు విధానంతో ఉపాధ్యాయుల అనధికార గైర్హాజరు నియంత్రించబడుతుంది. అంతేకాక విద్యార్థుల హాజరు కూడా పక్కాగా తెలిసిపోతుంది. నూతన విధానం అమలుకోసం ఇప్పటికే ఉపాధ్యాయులు వారి ఫోన్లలో సంబంధిత యాప్‌ను రిజిస్ట్రేషన చేసుకుంటున్నారు. ప్రతి ఉపాధ్యాయులు విధిగా ఉదయం, సాయంత్రం సమయాల్లో ముఖ గుర్తింపు ద్వారానే హాజరును నమోదు చేసుకోవాల్సి ఉంది.

# ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వంతో పోరాడుతాం

**కల్వకుర్తి, నవభూమి:-** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో జత కట్టి బీఆర్ఎస్ - బీజేపీలను ఓడించామని, ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోతే రోడ్డెక్కి ప్రజల తరఫున ప్రభుత్వంతో పోరాడుతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. వందేళ్ల చరిత్ర ఉన్న సీపీఐ ప్రజా ఉద్యమాలే ఊపిరిగా పని చేస్తోందని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా, కల్వకుర్తి పట్టణంలో శుక్రవారం సీపీఐ జిల్లా మూడవ మహాసభలు ప్రారంభం అయ్యాయి. కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి బాలనరసింహా అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. అంతకు ముందు పట్టణంలోని గచ్చుబావి నుంచి సభా ప్రాంగణం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ అసెంబ్లీలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ఎమ్మెల్యేలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం తప్ప, ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎర్రజెండా పార్టీ నుంచి ఎన్నికైన ఏకైక ఎమ్మెల్యేను అయిన తాను రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో గళమెత్తుతున్నానని చెప్పారు. దోపిడీదారులకు ఎర్రజెండా అంటే భయమని, ఎర్రజెండాకు ఎదురులేదని, కార్మికులకు 8 గంటల పని దినాలను సాధించి దోపిడీని అంతం చేయడంలో ఎర్రజెండా ప్రముఖ భూమిక పోషించిందన్నారు. దేశంలోని కమ్యూనిస్టులందరూ ఒక్కటైన రోజు ఎర్రకోటపై ఎర్రజెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ మన్‌కీ బాత్ కాకుండా జన్‌కీ బాత్ చేయాలని సూచించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ సంస్థల ఆస్తులు పెరిగాయని పేదలు మరింత పేదలుగా మిగిలారన్నారు. ఈజీఎస్ పథకంలో మోదీ ప్రభుత్వం కోతలు పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. బీజేపీని ఓడించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కళాకారుల ఆటపాటలు అందరినీ ఉర్రూతలూగించాయి. బహిరంగ సభకు నాయకులు వెంకటయ్య, ఆనంద్, ఫయాజ్, కేశవులు, నరసింహ, ఏసయ్య, విజేయుడు, సీహెచ్.శ్రీనివాసులు, చంద్రమౌళి, భరత్, శ్రీనివాసులు, పి. పరశురాములు, ధారదాసు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జాబ్ క్యాలెండర్ తక్షణమే భర్తీ చేయాలి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జాబ్ క్యాలెండర్ తక్షణమే ఉద్యోగాలు భర్తీ చేయాలని బిఆర్ఎస్ వి జిల్లా నాయకులు బడికల శ్రావణ్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ వి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం బడికల శ్రావణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి యువతీ యువకులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నేటి తోని సంవత్సరం గడుస్తున్నా ఉద్యోగాలు ఇవ్వకుండా అబద్ధపు మాటలతోనే గడుపుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి నిరుద్యోగులకు 4000 నిరుద్యోగ భృతి ఇస్తా అని హామీ ఇచ్చి నేటి వరకు కూడా అమలు చేయకపోవడం చాలా దారుణమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలని, నిరుద్యోగులకు 4000 నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు పట్టణ బిఆర్ఎస్వీ అధ్యక్షులు ఎండి నాయక్ బీఆర్ఎస్వీ నాయకులు అజయ్, చంద్ర కిరణ్, రామిడి లక్ష్మి కాంత్,సాయి కృష్ణ,శివ,మనీ,తాండ్ర నరేష్,వేల్పుల సాగర్,చిలుక అజయ్,సాయికిరణ్,సంతోష్ బిఆర్ఎస్ వి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ నిధి నేరుగా రైతుల ఖాతాల్లో జమ

**ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన వ్యవసాయ శాఖ అధికారులు,రైతులు**





**కాటారం,ఆగస్టు 2 నవభూమి ప్రతినిధి:**కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పీఎం కిసాన్ నిధి 20 వ విడత శనివారం రోజున నేరుగా రైతుల ఖాతాల్లోకి విడుదల చేయడం జరిగింది. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శనివారం రోజున ఉత్తరప్రదేశ్ లోని వారణాసి లో లాంఛనంగా రైతుల ఖాతాల్లోకి విడుదల చేశారు. వారణాసిలో శనివారం జరుగుతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కార్యక్రమాన్ని కాటారం లోని రైతు వేదికలో మండల వ్యవసాయ శాఖ అధికారులు మరియు పలు గ్రామాల రైతులు,ప్రజలు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ తెలియజేసారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా మాజీమంత్రి ఎర్రబెల్లి

**బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 03:**జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతపురం గ్రామనికి చెందిన బీఆర్ఎస్ మాజీ వార్డు మెంబెర్ కొండూరు నర్సయ్య అనారోగ్యం తో హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటుండగా, విషయం తెలుసుకున్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం నేరుగా హాస్పిటల్ కి వెళ్లి బాధితుని ఆరోగ్య పరిస్థితులను వైద్యులను అడిగి తెలుసుకొని,మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# పేద విద్యార్థులకు అండగా బుద్ధాస్ లైట్ ఇంటర్నేషనల్ అసోసియేషన్

**హైదరాబాద్, నవభూమి:-**సమాజ సంక్షేమానికి కట్టుబడిన ప్రపంచ బౌద్ధ సంస్థ.. బుద్ధాస్ లైట్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ (బీఎల్ఐఏ) పేద పిల్లలకు ప్రయోజనం చేకూర్చే స్వచ్ఛంద సేవా కార్యక్రమం ద్వారా.. తన నిబద్ధతను మరోసారి చాటుకుంది. హైదరాబాద్ కవాడిగూడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే 1 నుండి 5 తరగతుల పిల్లలకు 271 జతల బూట్లు, ఇండోర్ స్పోర్ట్స్ కిట్‌లను పంపిణీ చేసింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. పావన అభ్యర్థన మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇండోర్ ఆట వస్తువులను బీఎల్ఐఏ హైదరాబాద్ సభ్యులు విరాళంగా ఇచ్చారు. బూట్లను సింగపూర్ చాప్టర్‌కు చెందిన మేడమ్ మోరిన్ అందించారు. ఈ కార్యక్రమం ప్రపంచ వ్యాప్తంగా భాగస్వామ్య విలువల స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని.. బీఎల్ఐఏ నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. మాస్టర్ సింగ్ యున్ మార్గదర్శకత్వంలో స్థాపించబడిన బీఎల్ఐఏ.. మానవతా బౌద్ధమతాన్ని ప్రతిబింబిస్తుంది. కరుణ, సేవ, విద్య ద్వారా పేద పిల్లల జీవితంలో ఆధ్యాత్మిక అభ్యాసాన్ని అనుసంధానిస్తుంది. సంఘరఖి?త మహాథెరో నాయకత్వంలో, బీఎల్ఐఏ దక్షిణాసియా సలహాదారు చుహ్మెన్ నిరంతర సేవ చేస్తున్నారు. గతంలో మహబూబ్ నగర్, ఖమ్మం, షాద్ నగర్, హైదరాబాద్‌లోని అనేక ప్రభుత్వ పాఠశాలలకు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు అవసరమైన విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా.. బౌద్ధ తత్వశాస్త్రంలో బోధించిన దశ పరమిత (పది పరిపూర్ణతలు) ముఖ్యంగా దాన పరమిత (ఉదారత్వం పరిపూర్ణత)లకు ఇది సజీవ ఉదాహరణ. పాదరక్షలు, ఆటవస్తువులు వంటి ప్రాథమిక అవసరాలను తీర్చడం ద్వారా బీఎల్ఐఏ హైదరాబాద్ పేద పిల్లలకు ఆనందం, ఆశ, గౌరవాన్ని తీసుకురావాలనే లక్ష్యాన్ని కొనసాగిస్తోంది.